ప్రగతికి చిహ్నం మునునూరువారిపాళెం

- మారిన గ్రామాల రూపురేఖలు
- అన్నివర్గాలకు ప్రయోజనం



నూతన సచివాలయ భవనం

ముత్తుకూరు : ముత్తుకూరు మండల పరిధిలో ప్రశాంతతకు మారుపేరు అయిన మునునూరు వారిపాళెం ఈ ఐదేళ్ల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అనూహ్యంగా అభివృద్ధి చెందింది. థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు అతిచేరువలో ఉన్న ఎంపీపాళెం, పైనాపురం గ్రామాల్లో ఎమ్మెల్యేగా, మంత్రిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్ని మౌలిక వసతులు కల్పించారు. అన్ని ప్రధాన వీధుల్లో సీసీరోడ్ల నిర్మాణం జరిగింది. మురుగుకాలువ వ్యవస్థ ఏర్పడింది. మనబడి నాడు–నేడు ద్వారా పాఠశాలలు సరికొత్త అందాలు సంతరించుకున్నాయి.

ఆదర్శ గ్రామాలుగా..

ఎంపీపాళెంలో రూ.40 లక్షలతో నిర్మాణమైన బహుళార్థ ప్రయోజన గోదామును మంత్రి కాకాణి ఇటీవల ప్రారంభించారు. అలాగే, రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అలాగే, జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.39 లక్షలతో నీటినిల్వకు ఏర్పాటు చేసిన సంపు, పైపులైన్, రూ.23 లక్షలతో నిర్మించిన రక్షిత తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. అలాగే, మునునూరు వారిపాళెం సచివాలయం పరిధిలోని పైనాపురం పంచాయతీలో 2019 నుంచి 2023 వరకు రూ.9,59,57,000ల విలువైన అభివృద్ధి పనులు జరిగాయి. ఇందులో భాగంగా రూ.22 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రూ.14 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి ఇటీవల ప్రారంభమైంది. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి నవరత్నాల పథకాలు అందడంతో ఈ పల్లెలు ఆదర్శ గ్రామాలకు నమూనాలుగా నిలిచాయి.

మునునూరువారిపాళెం సచివాలయ పరిధిలో..

నాన్ డీబీటీ ద్వారా
రూ.**12,61,79,881**

డీబీటీ ద్వారా
రూ.**7,55,65,534**


నీటి నిల్వకు నిర్మించిన సంపు



విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం


బహుళార్థ ప్రయోజన గోదాము

ఐదేళ్లలో ఎంతో ప్రగతి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎంపీపాళెం పంచాయతీలో అన్ని అభివృద్ధి పనులు జరిగాయి. పంచాయతీ ప్రగతికి రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిధులు సమకూర్చడమే కాకుండా ఎంతో సహకారం అందించారు.

– మునుకూరు జనార్ధనరెడ్డి, సర్పంచ్, ఎంపీపాళెం

కనీవినీ ఎరుగని అభివృద్ధి



ఈ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో గ్రామాల్లో కనీవినీ ఎరుగని విధంగా అభివృద్ధి–సంక్షేమ అమలు జరిగింది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తాము కోరిన పనులన్నింటినీ మంజూరు చేసి, నిధులు విడుదల చేశారు.

– కావలి విజయకుమార్, సర్పంచ్, పైనాపురం

ప్రజలు సంతృప్తిగా ఉన్నారు



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు జరిగాయి. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందాయి. శక్తి వంచన లేకుండా పనిచేసిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ప్రజల్లో ఆదరణ మెండుగా ఉంది.

– నెల్లూరు శివప్రసాద్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు

క్లుప్తంగా

పటిష్టంగా ఎన్నికల నియమావళి

- జేసీ సేతు మాధవన్


మాట్లాడుతున్న జేసీ సేతు మాధవన్

కోవూరు : నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ అన్నారు. స్థానిక ఈఆర్వో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఇచ్చిన సూచనలను తప్పక పాటించాలన్నారు. ఎన్నికల కోడ్‌కు తగినట్లు చేపట్టాల్సిన బాధ్యతలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ చిరంజీవి

మనుబోలు : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగులు నిష్పాక్షికంగా తమ బాధ్యతలు నిర్వర్తించాలని తహసీల్దార్ చిరంజీవి అన్నారు. మండల కేంద్రమైన మనుబోలులోని ఆయన కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ నాయకుల సభలు, సమావేశాల్లో ఉద్యోగులు పాల్గొనరాదన్నారు. ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలంగా, వ్యతిరేకంగా వ్యవహరించరాదన్నారు. అలా చేసిన వారిని విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా అనుసరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఇప్పటికీ ఓటు నమోదు కోసం అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో డీటీలు శ్రీకాంత్ రెడ్డి, శివప్రసాద్, వీఆర్వోలు నాగార్జునరెడ్డి, శ్రీనివాసులు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

కుక్క దాడిలో ఏడుగురికి గాయాలు


తీవ్రంగా గాయపడిన చిన్నారి

కోవూరు : వీధి కుక్క దాడిలో ఏడుగురికి గాయాలైన ఘటన కోవూరు మండలం గుమ్మలదిబ్బ ప్రాంతంలో బుధవారం చోటుచేసుకుంది. కైకలూరుకు చెందిన ఓ కుటుంబం గుమ్మలదిబ్బ ప్రాంతంలో చేపల చెరువు వద్ద కాపలా ఉంటున్నారు. బుధవారం సాయంత్రం ఆరు బయట ఉంటున్న సమయంలో ఒక్కసారిగా మూడేళ్ల చిన్నారి సైదు లిల్లీ ముఖంపై వీధికుక్క విచక్షణారహితంగా దాడి చేసింది. అలాగే సమీపంలో ఉన్న గణేష్, యశ్వంత్, శేషమ్మ, చంద్రశేఖర్‌లతో పాటు మరో ఇద్దరిపై కూడా కుక్క దాడి చేసింది. వీరిని చికిత్స నిమిత్తం కోవూరు సీహెచ్‌సీకి తరలించారు. చిన్నారికి మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మిగిలిన వారికి కుక్క కాటు ఇంజెక్షన్లు వేశారు.

కసుమూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో తనిఖీ


పరిశీలిస్తున్న సుబ్బరాజు

వెంకటాచలం: మండలంలోని కసుమూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్) సుబ్బరాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యుత్ లోడ్‌ను చెక్ చేసి, లూజ్ కాంటాక్ట్స్ ఏమైనా ఉన్నాయానని పరిశీలించారు. ఏ ఫీడర్‌లో ఎంత లోడ్ విద్యుత్ వస్తోందని స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. కసుమూరు, ఇండస్ట్రియల్ క్వారీ, కురిచెర్లపాడు, పాలిచెర్లపాడు, కందలపాడు, ఇస్లాంపేట అగ్రికల్చర్ ఫీడర్లలో ఎంత విద్యుత్‌ను వినియోగిస్తున్నారని ఆరా తీశారు. అనంతరం సబ్‌స్టేషన్లోని రికార్డులు, ఎల్సీ, డ్యూటీ హ్యాండ్లింగ్ బుక్, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ తదితర రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏఈ తిరుపతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు


వైఎస్సార్‌సీపీలో చేరిన వ్యాపారవేత్తతో ఎమ్మెల్యే ప్రసన్న

కోవూరు : బుచ్చిరెడ్డిపాళెం పట్టణానికి చెందిన వ్యాపారవేత్త జి.శ్రీనివాసులు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్యాణ్ చక్రవర్తి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. నెల్లూరులోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం రాత్రి శ్రీనివాసులుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ గెలుపునకు శక్తివంచన లేకుండా పని చేస్తానని శ్రీనివాసులు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చెర్లో సతీష్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ మురళి, పార్టీ నేతలు ప్రసాద్ యాదవ్, కోవూరు రాఘవ, కట్ట శ్రీనివాసులు ఉన్నారు.

పశుసంవర్ధక సహాయకులకు అవగాహన


సూచనలు చేస్తున్న ఏడీ కృష్ణమౌర్య

కోవూరు : మేలుజాతి పశువుల ఉత్పత్తిపై పాడి రైతుల్లో మరింత అవగాహన కల్పించేలా పశుసంవర్ధక సహాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పశుసంవర్ధక సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శిక్షణలో చెప్పే అంశాలను పూర్తిస్థాయిలో తెలుసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని వివరించారు.

వైభవంగా ఏకాదశి పూజలు


ప్రత్యేకాలంకరణలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి


ఆశీర్వచనాలు అందజేస్తున్న అర్చకుడు

మనుబోలు : స్థానిక శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవాలయం(విష్ణాలయం)లో ఏకాదశి పూజలను బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకుడు హనుమాచార్యులు సూర్యోదయానికి ముందే స్వామివారికి అభిషేకాలు జరిపించి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. అనంతరం సుప్రభాత సేవ గావించి వేద మంత్రోచ్చారణల మధ్య భక్తుల గోత్రనామాలతో పూజలు జరిపించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాలకు దివంగత కలికి వెంకటసుబ్బారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి లక్ష్మీదేవమ్మ, కుమారుడు వినీల్‌రెడ్డి, కోడలు వైష్ణవి ఉభయకర్తలుగా వ్యవహరించారు. ప్రత్యేక పూజల అనంతరం ఉభయకర్తలకు అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.

వెంకటాచలంలో కేంద్ర బలగాల కవాతు


అనికేపల్లిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు

వెంకటాచలం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్థానిక పోలీసులతో కలిసి కేంద్ర బలగాలు బుధవారం వెంకటాచలం మండలంలో కవాతు నిర్వహించాయి. మండలంలోని అనికేపల్లి, నిడిగుంటపాళెం, గుడ్లూరువారిపాళెం గ్రామాల్లోని పలు వీధుల్లో తిరుగుతూ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతిఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ అంకమరావు, ఎస్సై రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి


కోవూరు : మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్


కొడవలూరు : దామేగుంటలో..

కోవూరు : గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనాసుజన్ అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే ఆకుకూరలు, పాలు, గుడ్లు తదితర పోషకాహారాన్ని సమపాళ్లలో తీసుకోవాలన్నారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో తయారు చేసే పౌష్టికాహారంపై దృష్టి సారించాలన్నారు. గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత ఉంటే తప్పనిసరిగా వైద్యాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ అరుణ ఉన్నారు.

ఆయుర్వేద సేవలను సద్వినియోగం చేసుకోండి

కొడవలూరు : గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సంబంధించి అనేక రకాల ఆరోగ్య సమస్యలకు ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రుల్లో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని గండవరం ఆయుర్వేద వైద్యాధికారిని గీత సూచించారు. యల్లాయపాళెం రెడ్డిగుంట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. కొన్నిరకాల ఆరోగ్య సమస్యలకు యోగా ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.పద్మావతి, ఏఎన్ఎం సుకన్య, హెచ్ఏ సురేష్, మహిళా పోలీస్ హెప్సిబా, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున, అంగన్‌వాడీ కార్యకర్త విజయలక్ష్మి పాల్గొన్నారు.

దామేగుంటలో..

దామేగుంట అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ ఎస్.నిర్మల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు రమణమ్మ, మాధవి, స్వర్ణలత, జయశ్రీ పాల్గొన్నారు.

నేడు మంత్రి కాకాణి ఎన్నికల ప్రచారం

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండలంలోని సూరాయపాళెం, యర్రబల్లి, విరువూరు గ్రామాల్లో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి బుధవారం తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొనాల్సిందిగా కోరారు.

658 మంది విద్యార్థుల హాజరు

ముత్తుకూరు : మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో బుధవారం జరిగిన పదో తరగతి పరీక్షలకు మొత్తం 707 మంది హాజరుకావాల్సి ఉండగా, 658 మంది హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని వెల్లడించారు.

చెంచుకృష్ణారెడ్డికి నివాళి



మనుబోలు : మండలంలోని గురివిందపూడి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మన్నెమాల సుధీర్‌రెడ్డి తండ్రి చెంచుకృష్ణారెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురివిందపూడిలో బుధవారం నిర్వహించిన చెంచుకృష్ణారెడ్డి ఉత్తరక్రియలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుమారులైన మన్నెమాల సుధీర్‌రెడ్డి, వసంతకుమార్‌రెడ్డిలను పరామర్శించారు. మంత్రి వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు మన్నెమాల శ్రీహరిరెడ్డి, ఏడెం మల్లికార్జునరెడ్డి, కసిరెడ్డి ధనుంజయరెడ్డి, చేవూరు ఓసూరయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుని బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ


ధ్వజారోహణ నిర్వహిస్తున్న అర్చకులు

ఇందుకూరుపేట : మండల కేంద్రమైన ఇందుకూరుపేటలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు బుధవారం అంకురార్పణ జరిగింది. ఆలయ అర్చకుడు ఉదయగిరి వెంకట శేషాచార్యులు ఆధ్వర్యంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరుకు చెందిన నున్నా వెంకటసుధాకర్, కరుణ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. రాత్రి స్వామివారికి శేష వాహనోత్సవం వైభవంగా జరిగింది. తొలుత స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. గ్రామ వీధుల్లో ఊరేగుతున్న స్వామివారికి భక్తులు కొబ్బరికాయ, కర్పూర హారతులతో స్వాగతం పలికారు. ఉభయదాతలుగా కంచర్ల సుబ్బారావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి వెంకట సుబ్బమ్మ వ్యవహరించారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్నివర్గాలకు మేలు


కోవూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


బుచ్చిరెడ్డిపాళెం రూరల్: ఎన్నికల ప్రచారంలో పార్టీ నేతలు

కోవూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగిందని, అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు అత్తిపల్లి అనూప్ రెడ్డి, కవరగిరి ప్రసాద్ అన్నారు. కోవూరులోని గాంధీ గిరిజన సంఘం ప్రాంతంలో వారు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఈ ఐదేళ్ల పాలనలో ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. అనంతరం మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఐదేళ్ల కాలంలో జరిగిన మేలు కంటే రాబోయే ఐదేళ్లలో రెట్టింపు స్థాయిలో మేలు జరుగుతుందని, ప్రతిఒక్కరూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకునేందుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

సంక్షేమ పథకాలే గెలుపునకు దోహదం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే దోహదపడుతాయని ఆ పార్టీ నగర పంచాయతీ కౌన్సిలర్లు అన్నారు. బుచ్చి నగర పంచాయతీ పరిధిలోని 6, 7 వార్డుల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. కౌన్సిలర్లు రహమత్, షకీల, మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా కుంభాభిషేకం


విశేషంగా తరలివచ్చిన భక్తులు

కోవూరు : మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన కోదండరామస్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేకం, సంప్రోక్షణ మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బలిపీఠాల ఊరేగింపులో ధర్మకర్తలు నల్లపరెడ్డి రాజేంద్రకుమార్ రెడ్డి, అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు నిరంజన్‌బాబురెడ్డి, నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శాంతి కల్యాణం

కుంభాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో స్వామివారి శాంతి కల్యాణం నేత్రపర్వంగా సాగింది. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది.